క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సీలేరు: సీలేరు గ్రామానికి చెందిన మహ్మద్ సునీషాబేగం బైపాస్ సర్జరీ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమె వైద్యానికి గానూ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.70 వేల చెక్కును ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శనివారం అందజేశారు. ఇటీవల ఈమె అనారోగ్యానికి గురై విశాఖలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. ఈ నిమిత్తం ఆమెకు రిలీఫ్ ఫండ్ అందజేశారు. సర్పంచ్ దుర్జు, ఎంపీటీసీ సాంబమూర్తి పాల్గొన్నారు.

20 మందికి వైద్య పరీక్షలు

జి.మాడుగుల: మండల కేంద్రంలో కె.బి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొక్కుల కన్నబాబు మాట్లాడుతూ శిబిరంలో 20 మందికి కంటి వైద్య పరీక్షలు చేశామని, అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేసినట్టు చెప్పారు. ఏజెన్సీలోని అన్ని ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫౌండేషన్ కో–ఆర్డినేటర్ లువ్వాబు రాజన్నదొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జానకిరావు, సత్యనారాయణ, యేసుబాబు, అర్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



బాధితునికి ఇంటి నిర్మాణ సామగ్రి అందజేస్తున్న జమాల్‌ఖాన్

ఎటపాక: మండలంలోని సాలెబుడప వలస ఆదివాసీ గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ శనివారం వితరణ అందజేశారు. బాధితుడు కొవ్వాసి రామయ్యకు ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ రేకులు, ఇనుప గొట్టాలు, వంట పాత్రలు, నిత్యావసరాలను జమాల్‌ఖాన్ అందించారు. జెకె సిటీ ట్రస్ట్ ఇన్‌చార్జి సయ్యద్ సుబానీ, అబ్బర్‌ఖాన్, అజీజ్, నటరాజ్ తదితరులున్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ



ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు

చింతూరు: రంజాన్ సందర్భంగా స్థానిక మసీదు–ఏ–యాసీన్‌లో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ చిచ్చడి మురళి, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, కో–ఆప్షన్ మెంబర్ అక్బర్‌అలీ, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ, ముస్లిం పెద్దలు, జక్రియా, కిఫాయత్, అయ్యూబ్‌అలీ, ఖాదర్‌షరీఫ్, షహెన్‌షా, ఇస్మాయిల్, ఇమామ్ ఎజాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

కిరాణా షాపులో చోరీ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

చింతూరు: స్థానిక మెయిన్‌రోడ్ సెంటర్‌లో నిస్తార్ కిరాణా షాపులో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి లక్షన్నర రూపాయల నగదు అపహరించారు. శనివారం ఉదయం ఓ వ్యాపారికి ఇచ్చేందు శుక్రవారం రాత్రి క్యాష్ కౌంటర్‌లో లక్షన్నర రూపాయలు నగదు ఉంచినట్టు కిరాణాషాపు యజమాని బైసిల్ తెలిపాడు. ఉదయం వచ్చి చూసేసరికి షాపు షట్టర్ తాళాలు పగలగొట్టి ఉన్నాయని చెప్పాడు. పోలీసుల సాయంతో తెరిచి చూడగా నగదు మాయమైనట్టు అతను వాపోయాడు. ఘటనా స్థలాన్ని సీఐ గజేంద్రకుమార్, ఎస్‌ఐ శ్రీనివాసరావు సందర్శించి వివరాలు సేకరించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే గిరిజనాభివృద్ధి

- గ్రామాల్లో పాడేరు, అరకు అసెంబ్లీ అభ్యర్థుల విస్తృత పర్యటన
- గ్రామస్తుల విశేష ఆదరణ



కొమ్మంగిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు



ఇంజరి పంచాయతీ జక్కం గ్రామంలో నేతలతో కలిసి పర్యటిస్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం తదితరులు



ముంచంగిపుట్టులోని సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు

చింతపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని కొమ్మంగి, ఎర్రబొమ్మల పంచాయతీల పరిధిలో కొలపరి, గెంజీగెడ్డ, సల్లాయి, బడగడ్డ, గందలవీధి, పెదకొండ, ఉరిసింగి, బయలగూడెం, సీతారాంపురం, రోలంగి, దానుగుల, కొండవంచుల, ఎర్రబొమ్మల గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధి కోసం సీఎం జగనన్న ఎంతో చేశారన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని, మీ అందరికీ అన్ని వేళల్లో అండగా ఉంటానన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్‌లు పాంగి లక్ష్మి, లోత పండయ్య, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, గోపినాయక్, శారద, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, మండల జేఏసీ కన్వీనర్ గణబాబు, ఎంపీటీసీ సభ్యులు రూతు, లోవరాజు, తంబేలు మోహన్‌రావు,నాయకులు బాబూరావు, కృష్ణారావు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందాయని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం ఇంజరి పంచాయతీ జక్కం, చీకుపనస గ్రామాలతో పాటు గోమంగి పంగళం, లింగేటి పంచాయతీ జె.పెదబయలు. డబ్బువీధి, కరకవీధి, గుల్లేలు పంచాయతీ చిన్నవంచరంగి, జంగంపుట్టు, బొంగరం పంచాయతీ వంచుర్బ, లక్ష్మీపేట పంచాయతీల్లో పలు గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు జగనన్న నేరుగా అందజేశారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాలుగా కనీస రోడ్డుకు నోచుకోని అనేక గ్రామాలకు జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అన్ని గ్రామాలకు రహదారులు, తాగునీటి సదుపాయం కల్పించిందన్నారు. కుట్ర రాజకీయాలు చేస్తున్న పొత్తుల పార్టీల నాయకులు మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మాజీ జెడ్పీటిసిలు గంగాభవాని, సూర్యనారాయణ, నాయకులు సింహాచలం, నవీన, ధనలక్ష్మి, అప్పారావు, అనంతరావు, రామారావు, కామేశ్వరరావు, రామన్న పడాల్, జీవన్, అప్పన్నదొర, బాబురావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయరూరల్: మండలంలోని చొంపి, సిరగం పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం పర్యటించి, జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి బాటలో నడవాలంటే జగనన్న మళ్లీ రావాలని, జగనన్నతోనే గిరిజనాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలిపించి, జగనన్నను సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ సభ్యులు రామచందర్, శత్రుఘున్, విజయ్‌కుమార్, రామ్మూర్తి, గురుమూర్తి, కామేష్, అర్జున్, రఘు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ (అరకులోయటౌన్): మండలంలోని కిమండ పంచాయతీ కుసుమగుడ, కంగారు మామిడి, కుసుమ వలస గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత సంక్షేమాభివృద్ధి కోసం జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు గణపల, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు ఎల్.బి.కిరణ్, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, నాయకులు సింహాచలం, వినోద్ కుమార్, కృష్ణారావు, హరి, చిరంజీవి, విన్సెంట్, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని వాలసీ పంచాయతీలోని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలోని, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని విస్తృతంగా ప్రచారం చేశారు. సర్పంచ్ సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శులు శెట్టి లక్ష్మణ్‌రావు, దానియేలు, ఉపాధ్యక్షుడు సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: రానున్న ఎన్నికలల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడం ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. పార్టీ సీనియర్ నేతలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. పంచాయితీల వారీగా పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి కార్యకర్తలంతా పట్టుదలతో పనిచేస్తే పార్టీకి భారీ మెజారిటీ ఇవ్వడం ఖాయమన్నారు. అరకు ఎంపీగా గుమ్మ తనూజరాణి,ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగంలను గెలిపించుకుంటే మన గిరిజన ప్రాంతం మరింతా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. సర్పంచ్ నీలకంఠం, నాయకులు సుందరరావు, రాంప్రసాద్, అర్జున్, రాంప్రసాద్, శివ, అప్పారావు, చలపతి, సాధురాం, రామరాజు, భాస్కర్, జగబంధు, పులిరాజు, దామోదరం, రామరావు, దాసు, బాబురావు, పరుశురాం, జగన్నాథం, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరావు, తదితరులు



అరకులోయలో సంక్షేమ పథకాలపై వివరిస్తున్న పార్టీ నాయకులు



వాలసీలో ప్రచారంలో గ్రామస్తులతో వైఎస్సార్‌సీపీ నాయకులు

క్రీస్తు బోధనలు ఆచరణీయం



రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గుణ, అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగం





పాడేరు, వై.రామవరంలలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

అరకులోయ టౌన్: మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి విశేష స్పందన రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ బీ.ఈ. సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏటా గుడ్ ఫ్రైడే అనంతరం శనివారం నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ అరకులోయ అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సీబీఎం డైరెక్టర్ టి.వెయిన్ జోషప్ వాక్య బోధనతో ప్రారంభమైన ర్యాలీ సద్రక్ పాస్టర్ ప్రార్థనతో ముగించారు. ఎన్టీఆర్ మైదానం నుంచి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఉత్సాహంగా జెండాలు చేతబట్టి ప్రధాన రహదారి, ఏరియా ఆస్పత్రి, బాప్టిస్టు చర్చి మీదుగా జిల్లా పరిషత్ అతిథి గృహం వరకు నిర్వహించారు. పాస్టర్ పెలోషిఫ్ ప్రతినిధులు బాబూరావు, ప్రసాదరావు, విజయ డానియల్, ప్రభుదాస్, శామ్యూల్, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ చలపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నారావు, సంపత్ కుమార్, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, క్రైస్తవ సోదరి, సోదరులు వందలాదిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన అందరికి టీ షర్ట్స్, టోపిలతోపాటు అల్పాహారం అందించారు.

పాడేరురూరల్(హుకుంపేట): జిల్లా కేంద్రమైన పాడేరులో క్రైస్తవ కుటుంబాలు శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పాస్టర్ల సంఘం ప్రతినిధులు ప్రారంభించారు. అక్కడ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని సుండ్రుపుట్టు చర్చి వరకు రన్ చేపట్టారు.

వై.రామవరం: ఈస్టర్ పండుగను పురస్కరించుకుని వై.రామవరంలో శనివారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసెస్ ర్యాలీ శనివారం నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీ విక్టర్ ఇమ్మానియల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి క్రీస్తు జీవిత చరిత్ర, ఈస్టర్ పండుగ, గుడ్‌ఫ్రైడే విశిష్టత గురించి వివరించారు. సమర్పణరావు, మాలతి, ఫిలిప్, సురేష్‌బాబు, గాబ్రియేల్, మార్కుబాబు, పాస్టర్లు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ పనులపై అవగాహన



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాజవొమ్మంగి: దోమల మందు పిచికారీ పనులపై జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారులు యామినిప్రియన నాగార్జున ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బందికి శనివారం అవగాహన కల్పించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ తదితర ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలో ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు, లాగరాయి పీహెచ్‌సీ పరిధిలో ఏప్రిల్ 23 నుంచి మే 3వ తేదీ వరకు, రాజవొమ్మంగి పరిధిలో మే 9 నుంచి 17వ తేదీ వరకు దోమల మందు పిచికారీ పనులు జరుగుతాయన్నారు. పిచికారీ చేపట్టే గ్రామాల్లో ఇంటింటికి ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులు సిబ్బందిని సూచించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో లక్ష్మణరావు, ఎంపీహెచ్‌ఎస్‌లు చిన్నయమ్మ, రమణ, సోమరాజు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు



బదిలీపై వెళ్తున్న అంకితశర్మను సత్కరిస్తున్న ఐపీవో ఉపేంద్ర, సిబ్బంది

ముంచంగిపుట్టు: విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే ఖచ్చితంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అరకు డివిజన్ పోస్టల్ ఐపీవో బి.ఉపేంద్ర అన్నారు.పెదబయలు,అరకు సబ్ పోస్టల్ ఆఫీసులలో పోస్టల్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ బదిలీలపై వెళ్లన్న అంకిత్ శర్మ, వామిరెడ్డి సాయి దిలీప్‌లకు అభినందన సభ శనివారం జరిగింది. ముంచంగిపుట్టు, పెదబయలు,అరకు పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన అరకు పోస్టల్ ఐపీవో ఉపేంద్ర వారికి జ్ఞాపికలు అందజేసి, దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐపీవో ఉపేంద్ర మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పనిచేసినా వారు చేసిన నిస్వార్థ సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. అకింత్‌శర్మ, సాయిదిలీప్‌ల సేవలను కొనియాడారు. వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పెదబయలు ఎస్‌పీఎం రామకృష్ణ ,ఎంవోలు శ్రీను, గోపాల్, పోస్టల్ బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విస్తృతంగా అవగాహన



వేటమామిడిలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ నాగమణి



తంటికొండలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



మారేడుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

అడ్డతీగల/రాజవొమ్మంగి/మారేడుమిల్లి: ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల సూచనల మేరకు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పర్యటించి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోని,, నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించినట్టు చెప్పారు.

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ మేరకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అడ్డతీగల మండలం పనుకురాతిపాలెం, వేటమామిడి, మల్లవరం మామిళ్ల, దుప్పులపాలెం, పెదమునకనగడ్డ, ధాన్యంపాలెం గ్రామాల్లో తహసీల్దార్ పి.నాగమణి పర్యటించి, ఓటు ప్రాధాన్యతపై శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి, వట్టిగెడ్డ, తంటికొండ గ్రామాల్లో తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ శనివారం పర్యటించారు. ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మారేడుమిల్లిలో తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ అధికారులు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టాన్సిల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి



చిన్నారిని పరీక్షిస్తున్న రాజవొమ్మంగి పీహెచ్‌సీ డాక్టర్ నాగార్జున

రాజవొమ్మంగి: ఐదు నుంచి 12 సంవత్సరాల వయస్సులోపు పిల్లల్లో ఇటీవల కాలంలో గవద బిళ్లలు(టాన్సిల్స్) సమస్య కనుపిస్తోందని, వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీకు వస్తే చికిత్స అందజేస్తామని వైద్యాధికారి నాగార్జున అన్నారు. నాటు వైద్యం జోలికి పోవద్దన్నారు. శనివారం గవద బిళ్లలతో, గొంతు నొప్పితో పీహెచ్‌సీకు వచ్చిన పలువురు చిన్నారులను పరీక్షించి చికిత్స అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 శాతం చిన్నారులలో ఈ లక్షణాలు కనుపిస్తున్నాయన్నారు. గొంతులో రెండు వైపులా వాపుతో వచ్చే గవద బిళ్లల వల్ల పిల్లలు నొప్పితో అల్లాడిపోతారని, ఏం తినలేక ఇబ్బంది పడతారన్నారు. దగ్గు, జర్వంతో ఇబ్బంది పడతారన్నారు. ఈ వ్యాధి ఉన్న వారి నుంచి పిల్లలకు సంక్రమిస్తుందన్నారు. సరైన మందులు వాడితే రెండు వారాల్లో తిరిగి పూర్తి ఆరోగ్యవంతులౌతారన్నారు. గవద బిళ్లల చికిత్సకు నాటు వైద్యం జోలికి వెళ్లవద్దని, అది ప్రాణాంతకమన్నారు. ఈ సమస్యతో బాధపడేవారిని ఇంటి వద్దనే ఉంచాలని, తేలికపాటి ఆహారం ఇవ్వాలని డాక్టర్ నాగార్జున సూచించారు.

అధైర్య పడకండి.. అండగా ఉంటాం



మల్లెతోటలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న అనంతబాబు

చింతూరు: అగ్ని ప్రమాద బాధితులెవరూ అధైర్య పడొద్దని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ భరోసా నిచ్చారు. మండలంలోని మల్లెతోటలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తామని, బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ నిచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

హుకుంపేట: మండల కేంద్రంతో పాటు ఆంధ్రా–ఒడిశా సరిహద్దు కామయ్యపేట ప్రధాన రహదారి దిగుడుపుట్టు జంక్షన్ వద్ద సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనచోదకుల లైసెన్స్, సీబుక్ తదితర వాహన రికార్డులను పరిశీలించారు. ప్రయాణికులు బ్యాగులు, లగేజీలను సోదా చేశారు.అనుమానితుల నుంచి వివరాలు సేకరించారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లోనూ తనిఖీ నిర్వహిస్తున్నట్టు సీఐ సన్యాసినాయుడు చెప్పారు.

స్టీల్ బిందెలో ఇరుక్కున్న బాలుడు

పెదబయలు: మండలంలోని గుల్లేలు పంచాయతీ కించూరు గ్రామానికి చెందిన వండలం సుబ్బారావు, దేవమ్మ దంపతులకు చెందిన రెండేళ్ల వయస్సున సాయి భరత్ శనివారం ఉదయం ఇంటి వరండాల్లో బాబు ఆడుకుంటుగా పక్కనే ఉన్న ఖాళీ బిందెలో కాలు పెట్టాడు. నడుం భాగం వరకు ఇరుక్కుపోయి ఏడువడంతో తల్లిదండ్రులు ఆందోళ చెందారు. స్థానికుల సాయంతో బిందెను కట్ చేసి బాలుడికి ఇబ్బంది లేకుండా బయటకు తీశారు. తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



బిందెలో ఇరుకున్న బాలుడిని బయటకు తీస్తున్న గ్రామస్తులు